## నేరేడుచర్ల మున్సిపల్ బడ్జెట్ రూ. 38.44 కోట్లు




**నేరేడుచర్ల, డైనమిక్ న్యూస్** నేరేడుచర్ల పురపాలక సంఘంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ అంచనాలు రూ. 38.44 కోట్లుగా ఖరారు చేశారు. మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకట రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో బడ్జెట్‌కు ఆమోదం తెలిపినట్లు కమిషనర్ చెన్నబోయిన నాగరాజు తెలిపారు.మొత్తం ఆదాయంలో మున్సిపల్ సొంత ఆదాయం రూ. 4.64 కోట్లు కాగా, ప్రభుత్వం నుండి రూ. 33.71 కోట్లు రావచ్చని అంచనా వేశారు. ఆస్తి పన్ను ద్వారా రూ. 1.72 కోట్లు, టౌన్ ప్లానింగ్ ద్వారా రూ. 1.78 కోట్లు, పన్నేతర వనరుల ద్వారా రూ. 0.55 కోట్లు, ఇంజనీరింగ్ విభాగం ద్వారా రూ. 0.48 కోట్లు లభించనున్నాయి.వ్యయాల విషయానికి వస్తే సిబ్బంది జీతాలకు రూ. 1.13 కోట్లు, పారిశుధ్యానికి రూ. 1.09 కోట్లు, విద్యుత్ చార్జీలకు రూ. 0.61 కోట్లు కేటాయించారు. అభివృద్ధి పనులకు అత్యధికంగా రూ. 33.75 కోట్లు ఖర్చు చేయనున్నారు. మొత్తంగా ఆదాయం, వ్యయం రెండూ రూ. 38.44 కోట్లుగా సమతుల్యంగా అంచనా వేశారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామివారి అభిషేకం నిర్వహణ



**హుజూర్‌నగర్, డైనమిక్ న్యూస్** బూరుగడ్డలోని శ్రీ ఆది వరహా లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దివ్యక్షేత్రంలో మంగళవారం క్షేత్రపాలకుడు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారికి పంచామృత అభిషేకాలు, ఆకు పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎంపీ లక్ష్మణరావు, చైర్మన్ యరగని బిక్షం గౌడ్, ధర్మకర్తలు యరగని సతీష్, బోయిన గంగయ్య, గూడెపు నాగలింగం, పిట్టల గురవయ్య, అద్దంకి సంధ్య, కస్తాల శంకర్ పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2న గ్రామ, వార్డు సభలు పూర్తి ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్



**సూర్యాపేట బ్యూరో, డైనమిక్ న్యూస్** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న నిర్వహించనున్న గ్రామ, మున్సిపల్ వార్డు సభలకు పూర్తి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులకు ఆదేశించారు.సభలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించి, ప్రజాప్రతినిధులు, ప్రజలను ఆహ్వానించాలని తెలిపారు. పథకాల లబ్ధిదారుల వివరాలు చదివి వినిపిస్తూ, వారికి లభించిన ప్రయోజనాలపై మాట్లాడేలా చూడాలని సూచించారు.రైతు భరోసా, ఉచిత విద్యుత్, సన్న బియ్యం, ఇందిరమ్మ జీవ బీమా, విద్యార్థుల అల్పాహార పథకం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు.

## గ్రామసభల ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలి: భట్టి విక్రమార్క




**సూర్యాపేట బ్యూరో, డైనమిక్ న్యూస్** ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ, వార్డు సభల ద్వారా ప్రజలకు తెలియజేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.ఏప్రిల్ 2న జరగనున్న ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ, రైతు భరోసా, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గ్రామసభల ద్వారా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులపై కలెక్టర్ పరిశీలన

**సూర్యాపేట బ్యూరో, డైనమిక్ న్యూస్** హుజూర్నగర్ మండల కేంద్రంలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం పరిశీలించారు. 110 ఎకరాల్లో 2,160 ఇళ్లతో నిర్మిస్తున్న ఈ కాలనీని త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.కాలనీలో అంతర్గత రోడ్లు, సభాస్థలి, మొక్కల నాటకం, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించి, అర్హులకే ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, మిషన్ భగీరథ కరుణాకర్ రెడ్డి, తహసిల్దార్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ, వార్డు సభలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్



**నల్గొండ బ్యూరో, డైనమిక్ న్యూస్** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న నిర్వహించనున్న గ్రామ, మున్సిపల్ వార్డు సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం, జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సభలు నిర్వహించి, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు.గ్రామసభల్లో వివిధ పథకాల లబ్ధిదారుల పేర్లు చదివి వినిపించడం, వారికి లబ్ధి పత్రాలు అందజేయడం, అవసరమైన సౌకర్యాలు కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. సభల నిర్వహణపై పూర్తి నివేదికలు సమర్పించాలని, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ఏర్పాట్లు వేగవంతం చేయాలని ఆదేశించారు.అధికారులు, సంబంధిత విభాగాల సిబ్బంది తప్పనిసరిగా హాజరై సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## మహనీయుల జయంతులు ఘనంగా నిర్వహించాలి: కలెక్టర్



**నల్గొండ బ్యూరో, డైనమిక్ న్యూస్** ఏప్రిల్‌లో జరిగే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతులను ఘనంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూచించారు. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.జయంతి సందర్భంగా విద్యార్థులకు మహనీయుల చరిత్రపై అవగాహన కల్పిస్తూ, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు అందిస్తామని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ సమస్యలపై అవసరమైతే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహణ



**సూర్యాపేట బ్యూరో, డైనమిక్ న్యూస్** రోడ్డు ప్రమాదాల నివారణ కోసం నిర్వహించిన "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె. నరసింహ పాల్గొని ప్రజలకు సూచనలు చేశారు.సూర్యాపేట పట్టణంలో కొత్త బస్టాండ్ నుంచి నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, పట్టణ పోలీసులు కలిసి స్థానిక ప్రజలు, ఆటో, టాక్సీ డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని సూచించారు.డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చడం తమ బాధ్యతగా భావించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి పోలీస్ స్టేషన్‌పై ఎస్పీ ఆకస్మిక తనిఖీ



**నల్లగొండ బ్యూరో, డైనమిక్ న్యూస్** జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లో సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలు, నమోదు అవుతున్న కేసుల వివరాలను పరిశీలించారు.కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం వహించకుండా చట్టప్రకారం నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పోలీసు అధికారులు ప్రజలతో మమేకమై నేర నియంత్రణకు కృషి చేయాలని, ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని ఆదేశించారు.డయల్ 100 కాల్స్‌కు త్వరిత స్పందన, పెట్రోలింగ్ బలోపేతం, రౌడీ షీటర్లపై నిఘా, సీసీ కెమెరాల ఏర్పాటు పెంపు పై దృష్టి పెట్టాలని చెప్పారు. గంజాయి, అక్రమ ఇసుక, పీడీఎస్ బియ్యం రవాణా, జూదం వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ల వాహనదారులపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ రాజు, ఎస్ఐ రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బూరుగడ్డ మాచవరంలో ఆది వరహా లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి వార్ల ఊరేగింపు



డైనమిక్ న్యూస్ హుజూర్ నగర్: శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానం లో తిరు కళ్యాణ మహోత్సవాలు సందర్భంగా ఉదయం సేవా కాలం. ఆరగింపు. తీర్థ ప్రసాద గోష్టి. జరిగినది. తిరిగి సాయంత్రం 6 గంటలకు గరుడసేవ బూరుగడ్డ మాచవరం గ్రామంలో స్వామి వార్ల ఊరేగింపు అనంతరం పరమపద ఉత్సవం మరియు మంగళ శాసనం తీర్థప్రసాద గోష్టి ఘనంగా జరిగింది. ఇట్టి కార్యక్రమంలో:- ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ చైర్మన్ యరగాని భిక్షం గౌడ్. ధర్మకర్తలు:- ఎరగాని సతీష్. ప్రార్థన బోయిన గంగయ్య. గూడెపు నాగలింగం. అద్దంకి సంధ్య ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు. శ్రీనివాసచార్యులు. అధ్యాపక స్వాములు ముడుంబై అనంతచార్యులు. ముడుంబై రంగాచార్యులు. ముడుంబై మొహనాచార్యులు. ముడుంబై లక్ష్మీనాధాచార్యులు. ముడుంబై రమాదేవి. మరియు ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## కుటుంబ సభ్యులను పరామర్శించిన కీసర సంతోష్ రెడ్డి



**డైనమిక్ న్యూస్ మోతే మార్చి 31** మోతే మండలం సిరికొండ గ్రామంలో ఇటీవల మరణించిన స్వర్గీయ బొర్రాలచ్చమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి. సిరికొండ సర్పంచ్ బొర్రా వెంకటేష్. గ్రామ శాఖ అధ్యక్షులు నందిగామ కృష్ణారెడ్డి. ఉప సర్పంచ్ రావుల రాజీవ్. కాంగ్రెస్ నాయకులు సతీష్ బాబు. రాజిరెడ్డి. మాజీ ఉపసర్పంచ్ మధుసూదన్. గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీమతి పులిమర్తి విజయశ్రీ ఉద్యోగ విరమణ అభినందన సన్మాన మహోత్సవము



**డైనమిక్ న్యూస్ మోతే మార్చి 31** మోతే మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మోతే లో గత ఐదు సంవత్సరాల నుండి ఫార్మసీ ఆఫీసర్గా నిధులునిర్వహిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారితో మమకారంగా మాట్లాడుతూ మంచి పేరు తెచ్చుకున్నారు విజయశ్రీ డ్యూటీ లో టైం టు టైం సక్రమంగా పేరు తెచ్చుకున్నారు ఈరోజు ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా డి ఎం హెచ్ ఓ పెండెం వెంకటరమణ డిప్యూటీ డిఎంహెచ్వో గాజుల చంద్రశేఖర రావు డాక్టర్ నాజియా. సుకన్య ఈ యొక్క పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపి తెలిపినారు ఈ యొక్క కార్యక్రమంలో ఆయుష మెడికల్ ఆఫీసర్ వాణి. పీహెచ్ఎన్ జయయలక్ష్మి. సూపర్వైజర్ పద్మ. నర్సింగ్ ఆఫీసర్స్ సుకన్య. శ్రీదేవి . సుజాత. గ్లోరీ. పి హెచ్ వి స్టాప్ మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## సాలోజిపల్లిలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనులు షురూ



**డైనమిక్ న్యూస్ మార్చ్ 31 టేక్మాల్ ప్రతినిధి** సాలోజిపల్లి గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ గల రోడ్డు అద్వాన్నంగా మారడంతో ప్రజల ఇబ్బం దులు గుర్తించి మంత్రి దామోదర్ రాజనర్సింహా దృష్టికి తీసుకెళ్లగా మంత్రి వెంటనే స్పందించి ఎన్ఆర్ఆజీఎస్ ద్వారా 5 లక్షలు మంజూరు చేశారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ మాట్లాడుతూ మంత్రి దన్యవాదాలు తెలియజేస్తూ సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు సాలోజిపల్లి సర్పంచ్ మొహమ్మద్ ఇర్షద్ మరియు మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ చైర్మన్ షేక్ మజహర్ మెదక్ జిల్లా డీసీసీ జనరల్ సెక్రటరీ ఆశిల సాగర్ ప్రెసిడెంట్ చంద్రయ్య పార్టీ నాయకులు సాముల్ శామ్యూల్ సీనియర్ నాయకులు వార్డ్ మెంబర్ శ్రీను బి యాదగిరి యాదయ్య, బాలరాజు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలి.

ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలిగ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**డైనమిక్ న్యూస్ మాసాయిపేట్** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ, సాయిల్ హెల్త్ కార్డ్, వ్యవసాయ తదితర ప్రభుత్వ పథకాల గురించి, ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామసభల్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు నిర్వహణకు ముందస్తుగానే షెడ్యూల్ తయారు చేసి పంచాయతి కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన ప్రాంతంలో గ్రామసభలు నిర్వహణతో పాటు గ్రామంలో ప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన లబ్ధిదారుల జాభితా చదివి వినిపించాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో జరిగే సభకు అగ్రికల్చర్, ఎడ్యుకేషన్, హౌసింగ్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు, తహశీల్దార్, ఎంపి డి ఓ లు తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. గ్రామ సభకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా టెంట్లు, కుర్చీలు, తాగునీరు ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే వారి కోసం గ్రామ సభలో ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారి నుంచి దరఖాస్తులను స్వీకరించాలని మంగళ వారం ఒక ప్రకటన తెలిపారు.

## దాతల సహకారంతో తరగతి గది ప్రారంభం



**నేరేడు చర్ల, డైనమిక్ న్యూస్** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దిన్నెలో దాతల సహకారంతో నిర్మించిన నూతన తరగతి గదిని మంగళవారం గ్రామ సర్పంచ్ నర్సింగ్ చిన్న సోములు ప్రారంభించారు.పారుపల్లి అనిల్ కుమార్, తక్కెలపాటి రవీంద్రనాథ్ ఠాగూర్‌ల ఆర్థిక సహకారంతో రూ.1.40 లక్షల వ్యయంతో ఈ గదిని నిర్మించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎల్. శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో దాతల పాత్ర కీలకమని తెలిపారు. భవిష్యత్తులో కూడా పూర్వ విద్యార్థులు, దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.అనంతరం దాతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

